గూడ్స్ రైల్లో ఈ-ఆటోలు

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : దక్షిణ మధ్య రైల్వే జోన్ తొలి సారిగా గూడ్స్ రైలు (ఎన్ఎంజీ రేకుల) ద్వారా ఎల్రక్ట్రిక్ ఆటోలు రవాణా చేశామని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ రవాణా ద్వారా రైల్వేకు ఏక కాలంలో రూ.17.50 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వరకు 1,770 కిలోమీటర్లు ఆటోలను రవాణా చేసినట్టు డీఆర్ఎం లోకేశ్ విష్ణోయ్ తెలిపా తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం.99/2024
తేది: 15.11.2024
స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
PUB/1146

దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిందిగా కోరబడుతున్నారు. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును. మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in**లో లభించే విధంగా వయా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

టెండర్ నం.	సంక్షిప్త వివరణ
83242038C	ప్రీ-ప్రింటెడ్ థర్మల్ ATVM టికెట్
38241388	ఫ్యాబ్రికేటెడ్ హ్యాండ్ బ్రేక్ వీల్
30243550	రబ్బర్ స్ప్రింగ్ సెట్‌లు
38241019B	స్టైకర్ కాస్టింగ్ వేర్ ప్లేట్
30243593A	లోయర్ స్ప్రింగ్ సీటు యాక్సిల్ బాక్స్ కోసం
33241135	సెకండరీ సస్పెన్షన్ కోసం ప్యాడ్ తప్పనిసరిగా
33241625B	తప్పనిసరి చేంజ్‌కిట్
33241640B	ఎల్‌హెచ్‌బి ఎసి కోసం తప్పనిసరి చేంజ్ ఐటంలు
67245011B	సరఫరా, స్థాపన, పరీక్షించుట
33241330	నాన్-ఆస్బెస్టాస్ ఆధారిత ఆర్గానిక్
6024PT035	ప్రొక్యూర్‌మెంట్ ఆఫ్ CMS క్రాసింగ్
30243594	థెర్మోప్లాస్టిక్ పాలిస్టర్
6624PLRC01	స్పేర్స్ సరఫరా కొరకు రేట్ కాంట్రాక్ట్
66247154	ప్రొక్యూర్‌మెంట్ ఆఫ్ సిలిండర్ల, వాల్వ్‌ల్స్
25244616	కొత్త IOH రిప్లేస్‌మెంట్ కిట్
66248000	ప్రొక్యూర్‌మెంట్ ఆఫ్ సిలిండర్ల, వాల్వ్‌ల్స్
66248015	ప్రొక్యూర్‌మెంట్ ఆఫ్ కర్వ్ మెయిన్
29231063C	E-70 కొరకు EP రిలే వాల్వ్ కొరకు కిట్
38242370	స్టైడింగ్ డోర్ ఏర్పాటు
29241356A	సెట్ ఆఫ్ లేబిరింత్ మరియు బేరింగ్ క్యాప్

గమనిక: టెండరు తెరచు గడువు తేదీలు క్ర.సం. 01 నుండి 03 తేది: 02.12.2024న, క్ర.సం. 04 తేది: 03.12.2024న, క్ర.సం. 05 & 06 04.12.2024న, క్ర.సం. 07,& 08 తేది: 05.12.2024న, క్ర.సం. 09 & 10, తేది: 06.12.2024న, క్ర.సం.11 & 13, తేది: 09.12.2024న, క్ర.సం.14 & 17, తేది: 10.12.2024న క్ర.సం.18, తేది: 12.12.2024, క్ర.సం.19, తేది: 16.12.2024న, క్ర.సం. 20, తేది: 18.12.2024న.
సవరణ: టెండరు ప్రకటన నం. 98/2024 తేది: 08.11.2024 టెండరు నం. 38.24.1014. గడువు తేది: 02.12.2024. సంక్షిప్త వివరణ. ప్రస్తుతం ఉన్న వాటికి బదులుగా టెండర్ నం.38.24.1014Aగా చదువు కోవలెను.
పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. **50 లక్షల** కంటే ఎక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి.
వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ దర్శించ గలరు.
ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, సికింద్రాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా) PUB/1147
దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వరుసగా CE/C-III/ SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ద.మ. రైల్వే, సికింద్రాబాద్ వారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01. NIT No. 34-CAO-C-SC-2024, తేది: 07-11-2024. **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్: ఏర్పేడు - పూడి స్టేషన్లు (కి.మీ.25.36) మధ్య ప్రతిపాదిత కొత్త బైపాస్ లైన్ కొరకు మరియు గూడూరు-రేణిగుంట స్టేషన్లు (కి.మీ.83.17) మధ్య ప్రతిపాదిత మూడవ లైన్ కొరకు భూమి సేకరణ కార్యకలాపాలు సులభతరం చేయుట. **అంచనా వ్యయం:** రూ. 11121980.61, **బయానా:** రూ. 205600.00, **పూర్తిచేయు కాలం:** 12 (పన్నెండు) నెలలు, **తెరుచు తేది:** 29.11.2024న 15.00గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ **https://ireps.gov.in** కు లాగిన్ కండి.
2) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
3) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.
చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కన్‌స్ట్రక్షన్, సికింద్రాబాద్

టెండర్ నెం.B/SG.TENDER NOTICE/ 9/2024-25, తేది: 14.11.2024 PUB/1148
దిగువ తెలిపిన పనుల కొరకు 09.12.2024న తేదీన 15.30 గం.వరకు దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్ కోరుచున్నారు.

క్ర.సం.01, టెండర్ నోటీస్ నెం. SCR-BZA-SNT-E09-OT24-25, తేది: 14.11.2024.
పని పేరు: BZA డివిజన్‌కు చెందిన VHF సెట్స్ మోటొరోల జిపి 328 (5W)-600 నెం.లకు మరమ్మతులు చేపట్టుటకు ప్రతిపాదన. **మొత్తం:** రూ.14,16,000, **బయానా:** రూ. 28300, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, CTB: లేదు.

వివరణ: ముగింపు తేది మరియు **సమయం:** 09.12.2024న 15.30 గం. కాగోరు టెండర్‌దారులు ఏదేని టెండర్‌కు మార్పులు/ సవరణను గమనించుటకు టెండర్ ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.inను దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు.
డివిజినల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ

ఇ-టెండర్ నోటీస్ నెం.08/DY.CSTE/ CN/GTL/2024, తేది: 15.11.2024 PUB/1149
దిగువ పనుల కొరకు డిప్యూటి చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్ (నిర్మాణం) దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ వారు సమర్థ ప్రాధికారి ఆమోదంతో భారత రాష్ట్రపతి తరపున 09.12.2024న 11.00 గం.వరకు ఇ-టెండర్లు (ఓపెన్) కోరుతున్నారు.

టెండర్ నెం.: G-SG-CN-GTL-13-2024, పని **వివరణ:** 1) గుంతకల్ స్టేషన్ వద్ద డిస్ట్రిబ్యూటెడ్ ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుకు సంబంధించి MACLS అవుట్‌డోర్ పనులు. 2) గుంతకల్ బైపాస్ స్టేషన్ వద్ద సెంట్రలైజ్డ్ ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుకు సంబంధించి MACLS అవుట్‌డోర్ మరియు ఇండోర్ పనులు. 3) GNT-GTL డబ్లింగ్‌కు సంబంధించి గుంతకల్ స్టేషన్ మరియు గుంతకల్ బైపాస్ స్టేషన్స్ వద్ద S&T గేర్స్ షిఫ్టింగ్.
అంచనా విలువ: రూ.19,46,39,075.82, **బయానా:** రూ.11,23,200.00, **పూర్తి చేయు కాలం:** 15 (పదిహేను) నెలలు. **బిడ్డింగ్ సిస్టమ్:** రెండు ప్యాకెట్ విధానం.
టెండర్‌దారులు టెండర్ దాఖలు చేయు కాలవ్యవధి ప్రారంభ తేదీ వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) కొరకు గమనించగలరు.
డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, (నిర్మాణం), గుంతకల్

ఇ-టెండర్ నోటీస్ నెం.C/E.29/ Elec/M/SC/25/DL/OT/2024-25, తేది: 14.11.2024 PUB/1150
దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరపున 06.12.2024న 15.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.:01, **ఇ-టెండర్ నెం.:** C/E.29/Elec/M/SC/25/DL/OT/2024-25, ఇ-టెండర్ నెం.: E-M-SC-25-OT-2024-25, **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్- కొత్త రన్నింగ్ రూమ్, KZJ వద్ద స్పెసిఫికేషన్ నెం.(RDSO/ 2013/EM/SPEC/0016 (REV'1') 2019 ప్రకారం హెవీ డ్యూటీ ఎలివేటర్ మెషీన్ రూమ్ లెస్ & గేర్‌లెస్ టైప్ 6 ప్యాసింజర్స్ సామర్థ్యం 1.0m/sec స్పీడ్‌తో, సెంటర్ ఓపెనింగ్ స్లైడింగ్ డోర్, డబుల్ డోర్ టైప్, 3 స్టోప్స్ మరియు 3 ఓపెనింగ్స్ డిజైన్, తయారి, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట. **టెండర్ విలువ:** రూ.13,04,800/-, **బయానా:** రూ. 26,100.00/-, CTF: రూ.0.00. **పూర్తి చేయు కాలం:** 6 నెలలు.
సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (M), సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన PUB/1151
భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎల్రక్ట్రికల్ ఇంజినీర్ (మెయింటెనెన్స్), గుంటూరు వారు GEM పోర్టల్: https://gem.gov.in ద్వారా దిగువ ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.01. టెండర్ టైటిల్: 03 సంవత్సరాల కాలానికి గుంటూరు డివిజన్‌లో SSE/E/M/NLDA అధికార పరిధిలో వైపల్యాలకు హాజరుగట అసెస్మెంట్ నిర్వహణ కొరకు నెలకు 2500 కి.మీ.లు నడుపుటకు క్యాబిన్‌లో 5 సీటర్‌తో 2 టన్నుల సామర్థ్యం (GVW)గల MUV అద్దెకు తీసుకొనుట. **టెండరు రిఫరెన్స్ నెం.GEM/2024/ B/5612335, తేది: 15.11.2024 సుమారు విలువ:** రూ. 22,51,440.00/- **బయానా డిపాజిట్:** రూ. 45,100.00/-, **టెండరు ఫారం ధర** (వాపసు రానిది): రూ.0.

ఇ-బిడ్లు ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేది మరియు సమయం: 09-12-2024న 16.00 గంటల వరకు.
ఏదేని తదుపరి సమాచారం/ సవరణ ఇ-పోర్టల్: **https://gem.gov.in**లో మాత్రమే ప్రచురించబడుతుంది.
సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/M/గుంటూరు
A1462

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

గోల్డ్‌కు ట్రంప్ గుబులు

- **దేశీయ విపణిలో క్రమేణా క్షీణిస్తున్న ధరలు**
- **గత 10 రోజుల్లో తులం రూ.5,350 తగ్గుదల**
- **అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపుతో మార్కెట్ రివర్స్‌గేర్**

న్యూఢిల్లీ, నవంబర్ 15: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం.. గోల్డ్ మార్కెట్ పతనానికి దారితీస్తున్నది. ఈ నెల 4న ట్రంప్ గెలిచినట్టు అధికారికంగా వెల్లడైన విషయం తెలిసిందే. అయితే అప్పట్నుంచి ఇప్పటిదాకా దేశీయ విపణిలో 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) బంగారం ధర రూ.5,350 (6.5 శాతం) పడిపోవడం గమనార్హం. డాలర్ ఇండెక్స్ (డీఎక్స్‌వై) అంతకంతకూ బలపడుతుండటం.. బులియన్ మార్కెట్‌ను బేరిష్ ట్రెండ్‌లోకి నెడుతున్నది. ప్రస్తుతం తులం రూ.77వేల దరిదాపుల్లో ఉన్నది. గత నెలాఖరున మునుపెన్నడూ లేనివిధంగా రూ.82,400 పలికిన సంగతి విదితమే. హైదరాబాద్‌లో తులం 22 క్యారెట్ రేటు రూ.70వేలకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివరిదాకా డౌన్‌ట్రెండ్ కొనసాగవచ్చన్న అంచనాలే వినిపిస్తున్నాయి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక, పాలసీ నిర్ణయాలు వచ్చేదాకా గోల్డ్ రేట్ కరెక్షన్ ఉంటుందంటున్నారు.

ఎందుకింత ఒత్తిడి?

గత 10 రోజులుగా బంగారం ధరలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. బహిరంగ మార్కెట్‌తోపాటు కమోడిటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్ లోనూ ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ట్రంప్ విధానాలను గమనిస్తే.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు చేపట్టారు. అమెరికాకు చైనా నుంచి వచ్చే వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధించడం, వీసా విధానాన్ని కఠినతరం చేయడం వంటివి వీటిలో ఉన్నాయి. మళ్లీ జనవరి నుంచి ఆయనే అధ్యక్షుడిగా రానుండటంతో అమెరికా ఎకానమీపై ముఖ్యంగా ఆ దేశ కరెన్సీ డాలర్‌కు ఎక్కడలేని డిమాండ్‌ను తెచ్చిపెడుతున్నది. దీంతో పెట్టుబడులన్నీ స్టాక్స్, బాండ్ల మార్కెట్ వైపు వెళ్లిపోతున్నాయి. ఫలితంగా పసిడికి ఆదరణ తగ్గి ధరల క్షీణత చోటు చేసుకుంటున్నది.

ప్రభావితాంశాలివే.. బిట్‌కాయిన్

బిట్కాయిన్‌పట్ల మదుపరులు చూపిస్తున్న అమితాసక్తి కూడా గోల్డ్ మార్కెట్ క్రాష్‌కు దారితీస్తున్నది. ఈ వర్చువల్ కరెన్సీకి అమెరికా మద్దతు ఉండబోతుందన్న అంచనాలే ఇందుకు కారణం. ఈ క్రమంలోనే తరలివస్తున్న పెట్టుబడులతో మళ్లీ ఆల్‌టైమ్ హైల్లోకి బిట్‌కాయిన్ విలువ వెళ్లింది. ప్రస్తుతం విలువ 89వేల డాలర్లపైనే పలుకుతున్నది.

ఈక్విటీ మార్కెట్లు

స్టాక్ మార్కెట్లలో నష్టాలను, ఒడిదొడుకులను తట్టుకొనేందుకు ఇన్వెస్టర్లు ఎంచుకొనే సురక్షిత పెట్టుబడి మార్గమే బంగారం. అయితే ప్రస్తుతం మారిన ట్రెండ్‌తో ఇన్నాళ్లూ పెట్టిన పెట్టుబడులను గోల్డ్ మార్కెట్ నుంచి మదుపరులు వెనక్కి తీసుకుంటున్నారు. రిస్క్ ఎక్కువగా ఉన్నా ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్ చేసేందుకు సిద్ధమైపోతున్నారు. ఈటీఎఫ్‌ల నుంచి తరలిపోతున్న నిధులే ఇందుకు నిదర్శనం.

ఉద్రిక్తతలు తగ్గుతాయని..

యూరప్తోపాటు పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలు కూడా పసిడి ధరల్ని కిందకు లాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైతే రాజకీయ, భౌగోళిక పరిస్థితుల్లో మార్పు ఉంటుందన్న విశ్వాసం మెజారిటీ మదుపరుల్లో కనిపిస్తున్నది.

డాలర్ ఇండెక్స్

ట్రంప్ గెలుపుతో ప్రపంచ కరెన్సీగా పేరున్న అమెరికా డాలర్లకు భారీగా డిమాండ్ వచ్చిపడింది. ఈ క్రమంలోనే డాలర్ ఇండెక్స్ పరుగులు పెడుతున్నది. దేశీయ మార్కెట్ నుంచి గతకొద్ది రోజులుగా తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం అమెరికన్ మార్కెట్లలోకే చేరుతున్నాయి.

గ్లోబల్ మార్కెట్‌లో..

అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరలు నేలచూపుల్నే చూస్తున్నాయి. ఔన్సు గోల్డ్ విలువ రికార్డు స్థాయిల నుంచి దిగజారింది. కొమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో 2,557.40 డాలర్లు పలికింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా పుత్తడి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది.

హైదరాబాద్‌లో అలెగ్రో పరిశోధన కేంద్రం

500 మంది సిబ్బందిని నియమించుకోనున్న సంస్థ

హైదరాబాద్, నవంబర్ 15: అమెరికాకు చెందిన మ్యాగ్నెటిక్ సెన్సింగ్ అండ్ పవర్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్(ఐసీ) సొల్యూషన్స్ సంస్థ అలెగ్రో మైక్రోసిస్టమ్స్.హైదరాబాద్‌లో రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్(ఆర్‌అండ్‌డీ)ని ప్రారంభించింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో వినీత్ నార్గోల్‌వాలా మాట్లాడుతూ..అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలోభాగంగానే హైదరాబాద్‌లో నూతన ఆర్‌అండ్‌డీ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు, తెలంగాణలో శక్తివంతమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో భాగమైనందుకు సంతోషంగా ఉన్నదని, అలాగే దేశీయ సెమీకండక్టర్ ఆశయాలకు తమవంతుగా సహాయ సహకారాలు అందించనున్నట్లు చెప్పారు. నగరంలో ప్రతిభ కలిగిన ఉద్యోగులకు కొదవ లేదని, అనుకూల ప్రభుత్వ పాలసీలతో ఇక్కడి విస్తరణకు అనుకూలంగా మారిందన్నారు. ప్రస్తుతం ఆర్‌అండ్‌డీ కోసం 100 మంది ప్రతిభ కలిగిన సిబ్బందిని నియమించుకున్నట్లు, సమీప భవిష్యత్తులో ఈ సంఖ్యను 500కి పెంచుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్జాతీయ ఆటోమొబైల్ దిగ్గజాలైన బీఎండబ్ల్యూ, అతిపెద్ద ఎల్రక్ట్రిక్ వాహన తయారీ సంస్థలకు అలెగ్రో మైక్రోసిస్టమ్స్ కీలక విడిభాగాలను సరఫరా చేస్తున్నది.

సింగరేణి రికార్డు లాభాలు

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకెళుతున్నది. అద్భుతమైన ప్రదర్శనను కనబరుస్తూ ఈ ఏడాది మొదటి అర్ధభాగంలోనే అధనంగా వెయ్యికోట్లకు పైగా లాభాలు గడించినట్టు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం తెలిపారు. ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్యకాలానికి గాను పన్ను చెల్లింపులకు ముందు రూ. 4 వేల కోట్ల స్థూల లాభాన్ని ఆర్జించినట్టు పేర్కొన్నారు. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,932 కోట్లతో పోలిస్తే 36 శాతం అధికమని చెప్పారు. అలాగే గడిచిన ఆరు నెలల్లో బొగ్గు అమ్మకాల ద్వారా రూ.17,152 కోట్లు, విద్యుత్తు విక్రయాల ద్వారా రూ.2,286 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

ప్రియంకానున్న బెంజ్ కార్లు

జనవరి 1 నుంచి 3 శాతం వరకు పెరగనున్న ధరలు

న్యూఢిల్లీ, నవంబర్ 15: జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్-బెంజ్ మరోసారి కార్ల ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల కార్ల ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం అధికమవడం, ద్రవ్యోల్బణం ఒత్తిడి, నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలను పెంచాల్సి వస్తున్నదని పేర్కొంది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో జీఎల్‌సీ మాడల్ రూ.2 లక్షల వరకు అధికమవనుండగా, టాప్-ఎండ్ మాడల్ మేబ్యాక్ ఎస్680 లగ్జరీ కారు రూ.9 లక్షల వరకు పెరగనున్నది. గడిచిన మూడు త్రైమాసికాలుగా ముడి సరుకుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ముఖ్యంగా కమోడిటీ ఉత్పత్తుల ధరలు 10 శాతానికి పైగా అధికమయ్యాయని, దీంతోపాటు లాజిస్టిక్ ఖర్చులు కూడా పెరిగాయని మెర్సిడెజ్-బెంజ్ ఇండియా ఎండీ, సీఈవో సంతోష్ తెలిపారు. డిసెంబర్ 31 లోపు బుకింగ్‌చేసుకున్న వాహనాలకు ఈ ధరల పెంపు నుంచి మినహాయింపు లభించనున్నదన్నారు. ప్రస్తుతం సంస్థ రూ.45 లక్షల నుంచి రూ.3.6 కోట్ల లోపు పలు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

తగ్గిన ఫారెక్స్ నిల్వలు

ముంబై, నవంబర్ 15: విదేశీ మారకం నిల్వలు మరింత కరిగిపోయాయి. ఈ నెల 8తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 6.477 బిలియన్ డాలర్లు తరిగిపోయి 675.653 బిలియన్ డాలర్లకు పడిపోయాయని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. అంతక్రితంవారంలోనూ నిల్వలు 2.675 బిలియన్ డాలర్లు తగ్గి 683.13 బిలియన్ డాలర్లకు తగ్గిన విషయం తెలిసిందే.

దిద్దుబాటు దిశగా మార్కెట్లు

- **ఆల్‌టైమ్ హై నుంచి 10 శాతానికిపైగా క్షీణించిన దేశీయ ఈక్విటీలు**

న్యూఢిల్లీ, నవంబర్ 15: ఈ ఏడాది దేశీయ స్టాక్ మార్కెట్లు ఎన్నో కొత్త రికార్డులను నెలకొల్పాయి. అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) రెండూ ఆల్‌టైమ్ హైలతో అదరగొట్టాయి. అయితే ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. గత కొద్ది రోజులుగా సూచీలు వరుస నష్టాలకే పరిమితమవుతున్నాయి మరి. ఈ క్రమంలోనే సెప్టెంబర్‌లో రికార్డు స్థాయిల నుంచి గమనిస్తే.. సెన్సెక్స్, నిఫ్టీలు 10 శాతానికిపైగా పడిపోయాయి. మరి కొద్ది రోజులూ దిద్దుబాటు దిశగానే ఈక్విటీ మార్కెట్లు పయనించవచ్చన్న అంచనాలున్నాయి.

ఇదీ సంగతి..

దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి. వాటిలో చైనా ఉద్దీపనలతో విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ మార్కెట్ నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుపోతుండటం కూడా ఉన్నది. గత నెలలోనే రూ.94,000 కోట్లు తరలిపోయాయి. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికానికి (జూలై-సెప్టెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటిస్తున్న నిరాశాజనక ఆర్థిక ఫలితాలూ కారణమే. అంతేగాక మదుపరుల లాభాల స్వీకరణ, అమెరికా బాండ్ ఈల్డ్స్ పెరగడం, డాలర్ ఇండెక్స్ పరుగులు పెడుతుండటం కూడా ఉన్నాయి. సెప్టెంబర్ 27న సెన్సెక్స్ ఆల్‌టైమ్ హై 85,978.25 పాయింట్లను చేరింది. తొలిసారి నిఫ్టీ కూడా 26,277.35 పాయింట్లను తాకింది. అయితే అక్టోబర్ నుంచి మార్కెట్లలో బేరిష్ ట్రెండ్ మొదలైంది. ఈ క్రమంలోనే ఆల్‌టైమ్ హై స్థాయి నుంచి చూస్తే ప్రస్తుతం సెన్సెక్స్ 8,397.94 పాయింట్లు లేదా 9.76 శాతం కోల్పోయింది. నిఫ్టీ సైతం 2,744.65 పాయింట్లు లేదా 10.44 శాతం పడిపోయింది.

ఓఆర్ఆర్‌పై టోల్ వసూళ్లలో అవకతవకలు

- **నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా కటింగులు**
- **నిర్వహణ లోపంతో వాహనదారులకు ఇబ్బందులు**
- **సాంకేతిక సమస్యలను పట్టించుకోని అధికారులు**



హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై టోల్ ప్లాజాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వాటి నిర్వాహకుల నిర్లక్ష్యంతోపాటు నిత్యం తలెత్తుతున్న సాంకేతిక సమస్యల వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఫాస్టాగ్ ఖాతాల నుంచి అడ్డగోలుగా డబ్బులు కట్ అవుతున్నాయని వాపోతున్నారు. దీంతో ఓఆర్ఆర్‌పై టోల్ వసూళ్లలో ఏం జరుగుతున్నదో అంతు చిక్కడం లేదు.

తరుచుగా సాంకేతిక లోపాలు

దాదాపు 160 కి.మీ. పొడవైన ఓఆర్ఆర్‌పై మొత్తం 19 టోల్ ప్లాజాలు ఉన్నాయి. వీటిలో నిత్యం ఏదో ఒక టోల్ ప్లాజా వద్ద సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి. ఫాస్టాగ్ లైన్లను ఏర్పాటు చేసినప్పటికీ నెట్‌వర్క్‌లో లోపాల వల్ల అదనపు చార్జీల భారం పడుతున్నదని, నిబంధనలకు అనుగుణంగా టోల్ వసూళ్లు జరగడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా 24 గంటల వ్యవధిలో రౌండ్ ట్రిప్ ప్రయాణానికి 50% మినహాయింపు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. ఫాస్టాగ్ చెల్లింపుల సందర్భంగా రేడియో ఫ్రీక్వెన్సీలో తలెత్తుతున్న లోపాలను టోల్ నిర్వహకులు సవరించడం లేదని, అక్రమంగా వసూలు చేస్తున్న అదనపు చార్జీలపై ఫిర్యాదు చేసేందుకు కూడా అవకాశం లేదని మండిపడుతున్నారు. టోల్ ప్లాజా కస్టమర్ కేర్ నంబర్లు సరిగా పనిచేయడం లేదని, ఇంత జరుగుతున్నా అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిర్లక్ష్యానికి రూ.30 వేలు మూల్యం

ఓఆర్ఆర్ టోల్ ప్లాజాల్లో నిర్వహకుల నిర్లక్ష్యం పరాకాష్ఠకు చేరింది. రామాంతపూర్‌కు చెందిన రాజ్‌కుమార్ గుమ్మి అనే వాహనదారుడు నిరుడు నవంబర్‌లో ఓఆర్ఆర్‌పై ప్రయాణించాడు. వెళ్లేటప్పుడు రూ.20 చెల్లించగా.. తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు మాత్రం ఆయన ఫాస్టాగ్ ఖాతా నుంచి రూ.10 బదులుగా రూ.90 వసూలు చేశారు. 24 గంటల వ్యవధిలో చేసే రౌండ్ ట్రిప్‌కు చార్జీలో 50% రాయితీ ఇవ్వకపోగా అదనంగా రూ.80 కట్ చేశారు. దీనిపై ఆయన ఫిర్యాదు చేయడంతో వినియోగదారుల ఫోరం తీవ్రంగా స్పందించింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సదరు టోల్ ప్లాజా నిర్వహకులకు ఏకంగా రూ.30 వేల జరిమానా విధించింది. ఆ మొత్తాన్ని నిర్ణీత గడువులోగా బాధితుడికి చెల్లించాలని